

డీఎస్సీ-2008 అభ్యర్థులకు త్వరలో పోస్టింగ్‌లు!

సంగారెడ్డి అర్బన్, జనవరి 17 (ఆంధ్రజ్యోతి) : డీఎస్సీ-2008లో నష్టపోయిన బీఈడీ అభ్యర్థులకు కాంట్రాక్టు టీచర్లుగా నియమించుకోవాలని గతేడాది ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. తాజాగా వారికి పోస్టింగ్‌లు ఇచ్చేందుకు విధివిధానాల రూపకల్పనపై సీఎం ఆమోదం తెలిపారు. జిల్లాలో ఇప్పటికే 184 మంది డీఎస్సీ 2008 అభ్యర్థుల సర్టిఫికేట్ వెరిఫికేషన్ కూడా విద్యాశాఖ పూర్తి చేసింది. ఈ నేపథ్యంలో వారికి త్వరలో పోస్టింగ్‌లు ఇచ్చే అవకాశం ఉందని విద్యాశాఖ వర్గాలు తెలిపాయి.

కొత్తగా ఏడు సహకార సంఘాలు

● ప్రభుత్వానికి ప్రతిపాదనలు ● వచ్చే నెలతో ముగియనున్న పాలకవర్గాల పదవీ కాలం

సంగారెడ్డి టౌన్, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): అన్నదాతలకు మెరుగైన సేవలందించేలా సహకార సంఘాలను బలోపేతం చేయడానికి సర్కారు చర్యలు చేపట్టింది. కొత్తగా ఏర్పడిన మండలాలతో పాటు మరి కొన్ని గ్రామాల్లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘా(పీఏసీఎస్)లను ఏర్పాటు చేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. సంగారెడ్డి జిల్లాలో కొత్తగా ఏడు సహకార సంఘాలను ఏర్పాటు చేయాలని జిల్లా యంత్రాంగం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది. ప్రస్తుతం జిల్లాలో 53 పీఏసీఎస్‌లు ఉండగా కొత్తగా సంఘాలతో కలిపి ఈ సంఖ్య 60కి చేరుకోనున్నది.

53 సంఘాలు.. 71 వేల మంది సభ్యులు

సంగారెడ్డి జిల్లాలో ప్రస్తుతం 53 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో 71 వేల మంది రైతులు సభ్యులుగా ఉన్నారు. ఇందులో 37 సహకార సంఘాలు డీసీసీబీ పరిధిలో ఉండగా, 16 సంఘాలు ఎస్‌బీఐ పరిధిలో కొనసాగుతున్నాయి. ఈ సంఘాల్లో కొనసాగుతున్న పాలకవర్గాల పదవీకాలం ఫిబ్రవరితో ముగియనున్నది. కొత్త పాలకవర్గాల ఏర్పాటుకు ముందే మరికొన్ని సంఘాలను ఏర్పాటు చేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు.

ఐదేళ్ల తరువాత అమలులోకి

సహకార సంఘాలను విస్తరించేందుకు వీలుగా 2020లోనే జిల్లా యంత్రాంగం ప్రతిపాదనలు సిద్ధం చేసింది. సహకార సంఘాల ఎన్నికల నేపథ్యంలో కొత్త సంఘాల ఏర్పాటు ప్రతిపాదనలకు అప్పట్లో ఆమోదం లభించలేదు. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో కొత్త సంఘాల ఏర్పాటుకు మార్గం సుగమమయింది. దీంతో జిల్లాలోని హత్నూర మండలం వడ్డేపల్లి, సదాశివపేట మండలం ఆత్మకూర్, కంగ్టి మండలం తడ్కల్, నాగలగిద్ద, నిజాంపేట, మొగుడంపల్లి, మునిపల్లిలో కొత్తగా సహకార సంఘాలు ఏర్పాటు కానున్నాయి. కొత్తగా ఏర్పాటు కానున్న సంఘాలకు ప్రస్తుతం ఉన్న సిబ్బందినే సర్దుబాటు చేయనున్నారు. ప్రస్తుతం ఉన్న సొసైటీలను ఏర్పాటు చేసే క్రమంలో పర్నిచర్ పంపకాలు కూడా సర్దుబాటు చేయనున్నారు.

కలివేముల వెంకట లక్ష్మమ్మ జాతరలో జగ్గారెడ్డి

అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్

సంగారెడ్డి రూరల్, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): కంది మండలం కలివేముల గ్రామ శివారులో వెలసిన శ్రీ వెంకట లక్ష్మమ్మ, భూ లక్ష్మమ్మ జాతర ఉత్సవాల్లో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి పాల్గొన్నారు. అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు మూడు రోజులుగా అంగరంగ వైభవంగా కొనసాగుతున్న వేడుకల్లో వందలాది మంది భక్తులు పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. అత్యంత పురాతన మైన ఈ వనదేవత ఉత్సవాలకు జుల్‌కల్, ఎద్దుమైలారం, ఇంద్రకరణ్, కాశీపూర్, చెర్యాల, కంది, చిమ్నాపూర్, తోపుగొండ, చెర్లగూడెం తదితర గ్రామాల నుంచి పెద్దఎత్తున ప్రజలు తరలివచ్చారు. ఉత్సవాలకు జగ్గారెడ్డి హాజరుకావడంతో ఆయనతో సెల్ఫీలు దిగేందుకు భక్తులు, అభిమానులు ఎగబడ్డారు. జై జగ్గన్న, జైజై జగ్గన్న అంటూ నినాదాలతో హోరెత్తించారు. జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఇంద్రకరణ్ ఎస్‌ఐ విజయ్‌కుమార్‌గౌడ్ అధ్వర్యంలో పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ పూజారులు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డిని ఘనంగా సన్మానించారు. ఎంతో చరిత్ర కలిగిన వనదేవతలు శ్రీ వెంకట లక్ష్మమ్మ, భూలక్ష్మమ్మ ఆలయాల అభివృద్ధి కోసం తన వంతు సహకారం అందిస్తానని జగ్గారెడ్డి తెలిపారు. ఆయన వెంట సీనియర్ కాంగ్రెస్ నాయకుడు జూలకంటి అంజనేయులు, మాజీ సర్పంచ్ నర్సింహులు, కాంగ్రెస్ నాయకులు రాజేందర్‌రెడ్డి, శ్రీశైలంయాదవ్, మహేందర్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.





వెంకట లక్ష్మమ్మ, భూలక్ష్మమ్మ ఆలయంలో పూజలు చేస్తున్న జగ్గారెడ్డి, జగ్గారెడ్డితో సెల్ఫీలు దిగుతున్న మహిళలు, అభిమానులు



వెలవెలబోతున్న మెదక్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం

రియల్ ఢాం

నిలిచిన స్థిరాస్తి విక్రయాలు

వెలవెలబోతున్న రిజిస్ట్రేషన్ కార్యాలయాలు

ప్రత్యామ్నాయం చూస్తున్న బ్రోకర్లు

మెదక్, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): రియల్ ఎస్టేట్ వ్యాపారంలో రెండుళ్లుగా కొనసాగుతున్న స్తబ్దత వీడడం లేదు. కోట్లాది రూపాయలు పెట్టుబడులు పెట్టి భూములు కొనుగోలు చేసిన వ్యాపారులకు ఈ పరిణామం దిక్కుతోచడం లేదు. సాధారణ ఎన్నికలకు ఏడాది ముందు నుంచి జిల్లాలో స్థిరాస్థి వ్యాపారం క్షీణించడం ప్రారంభమైంది. అమ్మేవారు తప్ప కొనేవారు లేకపోవడంతో వ్యాపారం మందగించింది. వ్యవసాయ భూములతో పాటు వ్యవసాయేతర భూములైన ఇళ్ల స్థలాల కొనుగోళ్లు భారీగా తగ్గిపోయాయి. భూముల ధరలు అందనంత ఎత్తులో ఉండడం, కొనుగోలు చేశాక మళ్లీ పెరిగే అవకాశం సన్నగిల్లిపోవడం తదితర కారణాలతో రియల్ ఎస్టేట్ వ్యాపారం మందగమనంగా కొనసాగుతోందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

రెండేళ్లుగా దిగజారిన పరిస్థితులు

రియల్ ఎస్టేట్ వ్యాపారం ఇంతగా కుంగడానికి గల పరిసితులు రాజకీయ నాయకుల ప్రవేశం వల్లనే అనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది. రియల్ వ్యాపారంలో లాభాలు గడించిన వ్యక్తులు ఆ తర్వాత పవర్ పోలిటిక్స్ వైపు అసక్తి కనబరుస్తున్న ఉదంతాలు చాలానే ఉన్నాయి. ఎమ్మెల్యేలు, ఎంపీలు మొదలుకొని కిందస్థాయి వరకూ స్థిరాస్తి వ్యాపారం వైపు ఆసక్తి కనబరుస్తుంటారు. రెండేళ్లుగా రాజకీయ నేతలు భూముల క్రయవిక్రయాలకు దూరంగా ఉంటుండడంతోనే వ్యాపారంలో స్తబ్దత నెలకొందని అంచనా వేస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ ముగిసిన తర్వాతనే స్తిరాస్థి వ్యాపారంలో కదలికలు చోటు చేసుకుంటాయని వ్యాఖ్యానిస్తున్నారు.

ధరలు తగ్గితేనే..

రియల్ వ్యాపారం మందగించడంతో జిల్లాలో ఉన్న మెదక్, నర్సాపూర్, రామాయంపేట, తూప్రాన్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు కళావిహీనంగా తయారయ్యాయి. 2024లో మెదక్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో 3,267 డ్యాక్యుమెంట్లు వచ్చాయని సబ్‌రిజిస్ట్రార్ కిరణ్‌కుమార్ వెల్లడించారు. మెదక్ పట్టణంలో కొత్తగా 30 వెంచర్లు వెలిశాయి. తూప్రాన్, చేగుంట, నర్సాపూర్‌తో పాటు పలు మండల కేంద్రాలలో కూడా వందలాది వెంచర్లు వేసి ప్లాట్లుగా విభజించారు. కానీ కొనడానికి జనాలు ఆసక్తి చూపడంలేదు. భూముల ధరలు దిగివస్తే మళ్లీ కొనుగోలు దారులు ఆసక్తి కనబర్చే అవకాశం ఉందని ఓ రియల్ వ్యాపారి తెలిపారు. 20 ఏళ్లలో ఇలాంటి సంక్షోభం ఎన్నడూ చూడలేదని వాపోయారు.

మెదక్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో గత రెండేళ్లలో జరిగిన రిజిస్ట్రేషన్లు

సంవత్సరం	డాక్యుమెంట్లు
2023	4,060
2024	3,267

రియల్ భూములకు రైతు భరోసా కట్

పటాన్‌చెరు, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): సాగుభూములకు మాత్రమే రైతు భరోసా వర్తించేందుకు ప్రభుత్వం చేపట్టిన సర్వే గ్రామాలలో ప్రారంభమైంది. హైదరాబాద్ నగరానికి సరిహద్దుగా ఉన్న పటాన్‌చెరు నియోకవర్గంలో రైతుభరోసా అమలును పక్కాగా అమలు చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టిని కేంద్రీకరించింది. ఇక్కడ భూముల ధరలు ఆకాశన్నంటుతున్నాయి. గతంలో ధరని ఆధారంగా మాత్రమే రైతుబంధు అమలు జరిగేది. పంచాయతీ లేఅవుట్లుగా మారి, ఇంకా రెవెన్యూ రికార్డుల్లో రైతుల పేర్లే వస్తున్న వాటిని సైతం గుర్తిస్తున్నారు. గ్రామాలవారీగా ల్యాండ్ కన్వర్షన్ కాకుండా రికార్డుల్లో కొనసాగుతున్న భూముల వివరాలను ఆయా గ్రామాల

మిగతా 8వ పేజీలో

జీజీహెచ్‌లో ఎంఆర్‌ఐ కలేనా?



- అవసరమైతే గాంధీ, ఉస్మానియాకు.. అత్యవసరమైతే ప్రైవేటుకు
- మెడికల్ కాలేజీ మంజూరై మూడేళ్లయినా అందుబాటులోకి రాని ఎంఆర్‌ఐ

సంగారెడ్డి అర్బన్, జనవరి 17 (ఆంధ్రజ్యోతి) : ఎక్స్‌రేలు, సీటీ స్కానింగ్‌లో బయటపడని ఆరోగ్య సమస్యలు ఎంఆర్‌ఐ (మ్యాగ్నెటిక్ రిసోనెన్స్ ఇమేజింగ్) పరీక్ష ద్వారా తెలుసుకోవచ్చు. దానికనుగుణంగా వైద్యం చేయడానికి వెసులుబాటు ఉంటుంది. మెదడు, నరాలు, కండరాల సమస్యలు, వెన్నెపూస, ఎముకల సమస్యలు, పక్షవాతం, తలకి తీవ్రగాయాలు, ఫిట్స్ తదితర సమస్యలుంటే ఎంఆర్‌ఐలో స్పష్టంగా తెలుస్తాయి. వీటి ఆధారంగా డాక్టర్లు సరైన చికిత్స ప్రారంభిస్తారు. ఇంతటి ప్రాధాన్యత ఉన్న ఎంఆర్‌ఐ స్కానింగ్ ప్రస్తుతం జిల్లాలో ఒక్క ప్రభుత్వ ఆస్పత్రిలో అందుబాటులో లేదు. జిల్లా కేంద్రంలోని సంగారెడ్డిలో ప్రభుత్వ మెడికల్ కాలేజీ, అనుబంధంగా 450 పడకల ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి ఉన్నా.. ఎంఆర్‌ఐ లేకపోవడంతో రోగులు హైదరాబాద్‌లో పెద్దాసుపత్రులకు వెళ్లక తప్పడం లేదు.

నిత్యం 1,500 ఓపీ..

సంగారెడ్డిలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి నిత్యం 1,500 మంది వరకు ఔట్‌పేషెంట్ సేవల కోసం వస్తుంటారు. జిల్లాలోని నారాయణఖేడ్, జహీరాబాద్, పటాన్‌చెరు, జోగిపేట, సదాశివపేట ప్రాంతాల నుంచే కాకుండా వికారాబాద్, మోమిన్‌పేట, శంకర్‌పల్లి, మెదక్, బీదర్ తదితర ప్రాంతాల నుంచి రోగులు ఇక్కడి వస్తుంటారు. నెలకు సుమారు 800 ప్రసవాలు, పదుల సంఖ్యలో వివిధ రకాల ఆపరేషన్లు జరుగుతాయి. అంతే కాకుండా జిల్లా నుంచి రెండు జాతీయ రహదారుల మార్గాలున్నాయి. వందల మంది క్షతగాత్రులు గాయాలపాలై చికిత్సకు ఇక్కడికి వస్తారు. ఇంతటి ప్రధానమైన ఈ జీజీహెచ్ ఆస్పత్రికి వచ్చే రోగుల తాకిడిని దృష్టిలో ఉంచుకుని ఎంఆర్‌ఐ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

హైదరాబాద్ వెళ్లాల్సిందే

ఎంఆర్‌ఐ స్కానింగ్ పరికరం స్థానికంగా అందుబాటులో లేకపోవడంతో హైదరాబాద్‌లోని గాంధీ, ఉస్మానియా, ఇతర పెద్ద ప్రభుత్వ ఆస్పత్రులకు రిఫర్ చేస్తున్నారు. అక్కడికి వెళ్లలేని రోగులు దగ్గరలోని ప్రైవేటు ఎంఆర్‌ఐ కేంద్రాలను ఆశ్రయిస్తున్నారు. ప్రైవేటులో ఎంఆర్‌ఐకు రూ. 10 వేల నుంచి రూ. 20 వేల వరకు వసూలు చేస్తున్నారు. ఆర్థిక భారంతో ప్రైవేటుకు వెళ్లలేక చాలామంది 60 కి.మీ ప్రయాణించి గాంధీ, ఉస్మానియాకు వెళ్తున్నారు. లేదంటే అరకొర వైద్యంతోనే సరిపెట్టుకుంటున్నారు. వందల కోట్ల రూపాయలు వెచ్చించి మెడికల్ కాలేజీ ఏర్పాటు చేసినా ఎంఆర్‌ఐ స్కానింగ్ అందుబాటులో లేకపోవడంతో మెరుగైన వైద్యసేవలు అందడం లేదని రోగులు వాపోతున్నారు. ఐదు నెలల క్రితం సంగారెడ్డి జనరల్ ఆస్పత్రిని సందర్శించిన వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఎంఆర్‌ఐ స్కానింగ్‌తో పాటు అదనంగా మరో సీటీ స్కాన్ మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. కానీ ఇప్పటివరకు ఆ హామీ నెరవేరలేదు. దీంతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా ఎంఆర్‌ఐ స్కానింగ్ అవసరాన్ని సర్కారు, వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు గుర్తించి వెంటనే మంజూరు చేయాలని రోగులు కోరుతున్నారు.

గ్రీన్ బడ్జెట్

నిధులు హాంఫట్

సదాశివపేట బల్దియాలో

హరితహారం సొమ్ము స్వాహా!

7లో



కిక్కిరిసి.. సౌకర్యాలు మరిచి

అధ్వానంగా మారిన జోగిపేట బస్టాండ్

ప్రతీ రోజూ 150కిపైగా బస్సుల రాకపోకలు

20 ఏళ్ల క్రితం నిర్మాణం.. రద్దీకి సరిపోక నరకం

7లో

తండ్రి చేతిలో

కొడుకు హతం

మద్యానికి బానిసై వేధింపులు..

నిద్రిస్తుండగా నరికి చంపిన తండ్రి

అరెస్టు చేసి రిమాండ్‌కు తరలింపు

7లో

టీ-హబ్ వాహనాలకు టెండర్లు

వరుస సెలవుల నేపథ్యంలో గడువు పొడగించాలని విన్నపాలు!

సంగారెడ్డి అర్బన్, జనవరి 17 (ఆంధ్రజ్యోతి) : సంగారెడ్డిలోని తెలంగాణ డయాగ్నస్టిక్ హబ్‌కు ల్యాబ్ శాంపిళ్లను తీసుకొచ్చేందుకు ఉపయోగించే వాహనాల టెండర్‌కు ఎట్టకేలకు అడుగులుపడ్డాయి. జిల్లావ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల నుంచి ల్యాబ్ శాంపిళ్లను సేకరించి టీ-హబ్‌కు చేర్చే వాహనాల కోసం ఏడాది కాలానికి గాను వైద్య ఆరోగ్యశాఖ ప్రతీ సంవత్సరం టెండర్ ప్రకటన ద్వారా ఒప్పందం కుదుర్చుకోవాల్సి ఉంటుంది. అయితే, తొలిసారి 2021 ఆగస్టు 31న టెండర్ జారీ చేశారు. ఆ తర్వాత ప్రతీ ఏటా టెండర్ చేపట్టకుండా పాత వారినే కొనసాగిస్తూ వచ్చారు. టీ-హబ్ నిర్వహకుడిని మ్యానేజ్ చేస్తూ తొమ్మిది వాహనాలకు బదులు ఆరు వాహనాలతోనే ల్యాబ్ శాంపిళ్లను రవాణా చేసినట్టు 'ఆంధ్రజ్యోతి2 పరిశీలనలోనూ వెల్లడైంది. ఈ నేపథ్యంలో 'టీ-హబ్‌లో వాహనాల దందా2 శీర్షికన పలుమార్లు కథనాలు ప్రచురించింది. విచారణ జరిపిన జిల్లా ఉన్నతాధికారులు శాంపిళ్ల రవాణా వాహనాల కోసం టెండర్ పిలుస్తూ కలెక్టర్ ఆదేశించారు. స్పందించిన జిల్లా యంత్రాంగం ఈ నెల 10న టెండర్ ప్రకటన జారీ చేశారు. కానీ, గతవారం వరుసగా సంక్రాంతి సెలవులు రావడం, టెండర్ ప్రకటనలో అస్పష్టత కారణంగా ఉందని గడువు పొడగించాలని పలువురు కోరుతున్నారు. సందేహాల కోసం నోటిఫికేషన్‌లో పేర్కొన్న నంబర్లకు ఫోన్ చేస్తే స్పందించడం లేదని పలువురు దరఖాస్తు దారులు వాపోతున్నారు.

పట్నం వారానికి వస్తున్నాం

రేపే కొమురవెల్లి మల్లన్న

మొదటివారం జాతర

- హైదరాబాద్ నుంచి వేలాదిగా తరలిరానునన్న భక్తులు
- నేటి సాయంత్రమే ధూళి దర్శనం
- బ్రహ్మోత్సవాల్లో ప్రధానఘట్టం
- సోమవారం పెద్దపట్నం, అగ్నిగుండాలు
- ముమ్మరంగా ఏర్పాట్లు

7లో

కొండపోచమ్మకు

కోటిదండాలు

- రేపటి నుంచి జాతర ప్రారంభం
- మూడు నెలల పాటు భక్తుల కోలాహలం
- ముడుపు కట్టి.. బోనమెత్తి మొక్కుల సమర్పణ

7లో

సంక్షేమ పథకాల సర్వే సజావుగా..

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల కోసం ప్రభుత్వం ముమ్మరంగా సర్వే నిర్వహిస్తున్నది. కలెక్టర్ నుంచి కిందిస్థాయి వరకు అందరూ క్షేత్రస్థాయిలో తిరుగుతున్నారు. దరఖాస్తులదారుల ఆర్థిక, సామాజిక స్థితిగతులను అంచనా వేస్తున్నారు.

సర్వే పకడ్బందీగా నిర్వహించాలి: సంగారెడ్డి కలెక్టర్



సుల్తాన్‌పూర్‌లో సర్వేను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

పుల్‌కల్, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న పథకాలు అర్హులైన లబ్ధి అందేలా పకడ్బందీగా సర్వే నిర్వహించాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి సూచించారు. చౌటకూర్ మండలం సుల్తాన్‌పూర్, సరాఖపల్లి గ్రామాల్లో శుక్రవారం సర్వే బృందాల పనితీరును ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను అమలు చేసేందుకు శ్రీకారం చుట్టిందన్నారు. సర్వే బృందాల్లోని సభ్యలందరూ వచ్చారా లేదా అని కలెక్టర్ ఆరా తీశారు. సర్వేలో తప్పులు లేకుండా బాధ్యతతో పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రతీ లబ్దిదారుని వివరాలను జాగ్రత్తగా పరిశీలించి, అవసరమైన డేటాను సక్రమంగా నమోదు చేయాలని ఆదేశించారు. లబ్దిదారుల ఆర్థిక పరిస్థితి, వారికి ఉన్న వ్యవసాయ భూమి, కుటుంబ సభ్యుల వివరాలు, పథకాలకు అర్హత వంటి అంశాలను పరిగణలోకి తీసుకోవాలన్నారు.భరోసా పథకం ద్వారా చిన్న రైతులకు, పేద రైతులకు ఆర్థిక సహాయం అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. ఈ పథకం ద్వారా లక్షలాది మంది రైతులకు లబ్ది చేకూర్చే ప్రయత్నంలో భాగంగా, అర్హులైన రైతులను గుర్తిచేందుకు సర్వే బృందాలు పరిశీలన చేపట్టాయన్నారు. సర్వే బృందాల పనితీరును సమీక్షించిన కలెక్టర్ జాప్యం లేకుండా త్వరితగతిన సర్వేను పూర్తి చేయాలన్నారు. సర్వే బృందాలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట అందోలు-జోగిపేట ఆర్డీవో పాండు తహసీల్దార్ కిరణ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి పావని తదితరులున్నారు.



నర్సాపూర్‌లోని చైతన్యపురికాలనీలో సర్వేను పరిశీలిస్తున్న కలెక్టర్

అర్హులైన వారికి పథకాలు అందుతాయి

మెదక్ కలెక్టర్ రాహుల్‌రాజ్

నర్సాపూర్, జనవరి 17(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల ఎంపిక కోసం చేస్తున్న సర్వేను పారదర్శకంగా నిర్వహిస్తున్నామని కలెక్టర్ రాహుల్‌రాజ్ పేర్కొన్నారు. శుక్రవారం నర్సాపూర్ పట్టణంలోని చైతన్యపురికాలనీలో రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న వారి సర్వేతో పాటు మండలంలోని రెడ్డిపల్లి గ్రామంలో భూముల సర్వే తీరును కలెక్టర్ అడిగి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మెదక్ జిల్లాలో ప్రత్యేక అధికారులు, మండల స్థాయి అధికారులతో కలసి సర్వే పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతుభరోసా పథకం అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఏడాదికి 12వేల రూపాయలను రెండు విడతలుగా అందించేందుకు ప్రభుత్వం రైతు భరోసా పథకం ప్రారంభించనుందని తెలిపారు. అదేవిధంగా అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి రేషన్‌కార్డు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. గ్రామసభలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలోని వార్డుల్లో అర్హుల జాబితల రూపకల్పన తయారు చేయాలన్నారు. లబ్దిదారుల ఎంపిక ప్రక్రియలో దారిద్రరేఖకు దిగువన ఉన్న నిరుపేదలను గుర్తించాలని సూచించారు. కార్యక్రమంలో నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్‌రెడ్డి, తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో మాధవిలత, మున్సిపల్ కమిషన్ తదితరులు న్నారు.


SANKRANTI BLOCKBUSTER
విజయవంతమైన 2వ వారం



సుదర్శన్ 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
భ్రమరాంబ 70ఎంఎం - కూకట్‌పల్లి
కోణార్క్ 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
ఫోరం మాల్ - కూకట్‌పల్లి
ఆర్.కె. - బంజారాహిల్స్
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
గలేరియా - పంజాగుట్ట
ఐకాన్ - హైటెక్‌సిటీ
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి
అట్రియమ్ - గచ్చిబౌలి
ప్రిస్మ్ మాల్ - గచ్చిబౌలి
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
ఎం.పి మాల్ - కాచిగూడ
బిఐఎస్ఎమ్ - మదీనగూడ
నెక్లెస్ సత్వ - కవాడిగూడ
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
మంత్రామాల్ - అత్తాపూర్
సుధా - శాలిబండ
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
టి.ఎస్.ఆర్ - కొంపల్లి
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం
సినీ ప్లానెట్ - కొంపల్లి
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఏషియన్ రాధిక - కాప్రా
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
మిరాజ్ సినిమాస్ - బాలానగర్
మిరాజ్ సినిమాస్ - చందానగర్
సినీటౌన్ - మియాపూర్
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
మూవీటైమ్ - అమీర్‌పేట
ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
స్కైమాల్ - సనత్‌నగర్
టివోలి - సికింద్రాబాద్
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
షా షహెన్‌షా - చింతల్
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
మూవీమ్యాక్స్ - మౌలాలి
జె.పి.సినిమాస్ - చందానగర్
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల

BLOCKBUSTER HUNTING
నేడే చూడండి



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
విశ్వనాథ్ 70ఎంఎం - కూకట్‌పల్లి
మెగా 70ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
ఫోరం మాల్ - కూకట్‌పల్లి
ఆర్.కె. - బంజారాహిల్స్
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
గలేరియా - పంజాగుట్ట
ఐకాన్ - హైటెక్‌సిటీ
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి
అట్రియమ్ - గచ్చిబౌలి
ప్రిస్మ్ మాల్ - గచ్చిబౌలి
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
ఎం.పి మాల్ - కాచిగూడ
బిఐఎస్ఎమ్ - మదీనగూడ
నెక్లెస్ సత్వ - కవాడిగూడ
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
మంత్రామాల్ - అత్తాపూర్
సుధా - శాలిబండ
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
టి.ఎస్.ఆర్ - కొంపల్లి
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం
సినీ ప్లానెట్ - కొంపల్లి
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఏషియన్ రాధిక - కాప్రా
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
మిరాజ్ సినిమాస్ - బాలానగర్
మిరాజ్ సినిమాస్ - చందానగర్
సినీటౌన్ - మియాపూర్
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
మూవీటైమ్ - అమీర్‌పేట
ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
స్కైమాల్ - సనత్‌నగర్
టివోలి - సికింద్రాబాద్
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
షా షహెన్‌షా - చింతల్
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
మూవీమ్యాక్స్ - మౌలాలి
జె.పి.సినిమాస్ - చందానగర్
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల

BLOCKBUSTER PONGALUU
నేడే చూడండి



సంధ్య 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్‌రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
SVC యాదగిరి 70ఎంఎం - సంతోష్‌నగర్
Dolby atmos 4k laser projection with Luxary Seats
మల్లికార్జున 70ఎంఎం - కూకట్‌పల్లి
అర్జున్ 70ఎంఎం - కూకట్‌పల్లి
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్
రాజధాని 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
ఫోరం మాల్ - కూకట్‌పల్లి
ఆర్.కె. - బంజారాహిల్స్
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
గలేరియా - పంజాగుట్ట
ఐకాన్ - హైటెక్‌సిటీ
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి
అట్రియమ్ - గచ్చిబౌలి
ప్రిస్మ్ మాల్ - గచ్చిబౌలి
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
ఎం.పి మాల్ - కాచిగూడ
బిఐఎస్ఎమ్ - మదీనగూడ
నెక్లెస్ సత్వ - కవాడిగూడ
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
మంత్రామాల్ - అత్తాపూర్
సుధా - శాలిబండ
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
టి.ఎస్.ఆర్ - కొంపల్లి
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం
సినీ ప్లానెట్ - కొంపల్లి
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఏషియన్ రాధిక - కాప్రా
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
మిరాజ్ సినిమాస్ - బాలానగర్
మిరాజ్ సినిమాస్ - చందానగర్
సినీటౌన్ - మియాపూర్
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
మూవీటైమ్ - అమీర్‌పేట
ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
స్కైమాల్ - సనత్‌నగర్
టివోలి - సికింద్రాబాద్
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
షా షహెన్‌షా - చింతల్
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
మూవీమ్యాక్స్ - మౌలాలి
జె.పి.సినిమాస్ - చందానగర్
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల

క్రైం కార్నర్

మోటార్‌సైకిల్‌పై నుంచి పడి..
చికిత్సపొందుతూ ఒకరి మృతి

చిలప్‌చెడ్, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): మోటార్ సైకిలుపై వెళుతున్న వ్యక్తి అదుపు తప్పి కింద పడడంతో తీవ్ర గాయాలపాలై చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో మృతిచెందిన సంఘటన మండలం పరిధిలోని సోమక్కపేట గ్రామంలో చోటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన పోగుల యాదగిరి(63) ఈ నెల 5వ తేదీన శిలంపల్లి గ్రామానికి పొలం పనుల నిమిత్తం వెళ్లి టీవీఎస్ ఎక్సెల్ బండిపై వస్తుండగా గ్రామ శివారులోకి రాగానే అదుపు తప్పి కిందపడ్డాడు. యాదగిరి తలకు గాయం కాగా, స్థానికులు ఆటోలో సంగారెడ్డిలోని ఎంఎన్ ఆర్ ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో వైద్యుల సూచన మేరకు హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం సాయంత్రం మృతిచెందాడు. యాదగిరి కుమారుడు పోగుల రాజశేకర్ శుక్రవారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

చెరువులో పడి వ్యక్తి..

టేక్మాల్, జనవరి17(ఆంధ్రజ్యోతి) : చెరువులో పడి ఓ వ్యక్తి మృతిచెందిన సంఘటన మండల పరిధిలోని హసన్‌మహ్మద్‌పల్లి గ్రామంలో గురువారం రాత్రి చోటుచేసుకున్నది. కుటుంబసభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన తెరగొర్ర అనిల్(25) గురువారం రాత్రి గ్రామ సమీపంలోని నాగులకుంటకు కాలకృత్యాలు నిమిత్తం వెళ్లాడు. రాత్రికి ఇంటికి రాకపోవడంతో చుట్టు పక్కల వెతికినా ఆచూకీ లభించ లేదు. శుక్రవారం ఉదయం 8 గంటల సమయంలో నాగులకుంట వద్ద వెతుకుతుండగా కట్టపై అనిల్ సెల్‌ఫోన్ కనిపించింది. అనుమానంతో గ్రామస్థులు కుంటలో వెతకడంతో అనిల్ మృతిదేహం లభించింది. అనిల్‌కు ఈత రాకపోవడంతోనే మృతి చెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. మృతుడి తల్లి దుర్గమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ తుక్కయ్య తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మృతిదేహాన్ని జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

భర్తతో గొడవ.. భార్య ఆత్మహత్య

గజ్వేల్ రూరల్, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): భర్తతో గొడవకు దిగిన భార్య క్షణికావేశంలో ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన గజ్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజ్ఞాపూర్‌లో చోటుచేసుకున్నది. గజ్వేల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన మోనుపాల్‌కు బీహార్‌కు చెందిన పుతుల్‌కుమారి(19)తో ఏడాదిన్నర క్రితం వివాహం జరిగింది. మోనుపాల్ బతుకుదెరువు కోసం పుతుల్‌కుమారితో కలిసి ప్రజ్ఞాపూర్‌కు వలస వచ్చాడు. రెండు నెలల క్రితం ప్రజ్ఞాపూర్‌లో ఓ ఇంట్లో అద్దెకు చేరిన మోనుపాల్ స్థానికంగా ఉన్న ఓ ఐరన్ పరిశ్రమలో కార్మికుడిగా పనిచేస్తున్నాడు. గురువారం రాత్రి పనికి వెళ్లిన మోనుపాల్ తిరిగి శుక్రవారం ఉదయం ఇంటికి వచ్చాడు. ఈ క్రమంలో పుతుల్‌కుమారికి వాట్సాప్‌లో మోనూపాల్ సిగరేట్ తాగుతున్నట్లు అతని స్నేహితుడు ఫొటో పంపించాడు. ఇదే విషయమై శుక్రవారం ఉదయం మోనుపాల్‌కు పుతుల్‌కుమారికి మధ వాగ్వాదం చోటుచేసుకున్నది. కొద్దిసేపటి తర్వాత మోనూపాల్ తాము అద్దెకు ఉండే ఇంటి భవనంపైకి పడుకునేందుకు వెళ్లి మధ్యాహ్నం 2 గంటల సమయంలో కిందికి వచ్చి చూసేసరికి పుతుల్‌కుమారి ఉరేసుకుని ఉంది. ఈ విషయం తెలుసుకున్న స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పుతుల్‌కుమారి మృతదేహాన్ని గజ్వేల్ ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఇంట్లో గొడవపడి యువకుడు..

కొల్చారం, జనవరి 17 (ఆంధ్రజ్యోతి) : ఇంట్లో గొడవపడి ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన కొల్చారం మండలం కిష్టాపూర్ గ్రామంలో చోటుచేసుకున్నది. గ్రామస్థులు, పోలీసుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన ఎంబరి లక్ష్మణ్(23) హైదరాబాద్‌లో కారు డ్రైవింగ్ చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. కొన్ని నెలల క్రితం తన చెల్లి పెళ్లి కోసం అప్పు కావడంతో లక్ష్మణ్ తల్లి మల్లమ్మ రెండు గుంటల వ్యవసాయ భూమి అమ్మి అప్పులు తీర్చాలనుకుంది. దీంతో కుమారుడు లక్ష్మణ్ తనకు కారు కావాలని గొడవ పడ్డాడు. గురువారం రాత్రి అందరూ పండుకున్న తరువాత ఇంట్లో దూలానికి ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అర్ధ రాత్రి తల్లి చూసేసరికి కొడుకు మృతిచెందడంతో గుండెలు బాదుకుంది. తండ్రి కొన్ని సంవత్సరాల క్రితం అనారోగ్యంతో మృతి చెందడంతో కూతురును, కొడుకును ఆమె పోషించేంది. స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఎస్ఐ గౌస్ పంచనామా నిర్వహించి, మృతదేహాన్ని మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించారు.

గుండెపోటుతో
ఈతవనంలో గీత కార్మికుడి మృతి

తొగుట, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): గుండెపోటుకు గురై గీత కార్మికుడు మృతిచెందిన సంఘటన తొగుట మండలం ఎల్లారెడ్డిపేట గ్రామంలో శుక్రవారం జరిగింది. గ్రామస్థుల కథనం ప్రకారం... గ్రామానికి చెందిన బుర్ర వీరాస్వామిగౌడ్(56) కులవృత్తి చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకునేవాడు. అతడికి భార్య కమలమ్మ, కొడుకు సురేష్, కూతుళ్లు శిరీష, హారీష ఉన్నారు. రోజు మాదిరిగా శుక్రవారం ఉదయం వీరాస్వామి కల్లు తీయడానికి ఈత వనం వద్దకు వెళ్లాడు. అక్కడ చెట్టు ఎక్కే క్రమంలో స్వామిగౌడ్‌కు గుండెపోటు రావడంతో కింద పడి అక్కడికక్కడే మృతిచెందాడు.

ఈనెల 24న బ్రహ్మాండమైన విడుదల



ASIAN LAXMIKALA CINEPRIDE లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
ఫోరం మాల్ - కూకట్‌పల్లి
ఆర్.కె. - బంజారాహిల్స్
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
గలేరియా - పంజాగుట్ట
ఐకాన్ - హైటెక్‌సిటీ
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి
అట్రియమ్ - గచ్చిబౌలి
ప్రిస్మ్‌మాల్ - గచ్చిబౌలి
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
ఎం.పి మాల్ - కాచిగూడ
బిఐఎస్ఎమ్ - మదీనగూడ
నెక్లెస్ సత్వ - కవాడిగూడ
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
మంత్రామాల్ - అత్తాపూర్
సుధా - శాలిబండ
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
సినీమార్ట్ - ఆర్.సి.పురం
సినీ ప్లానెట్ - కొంపల్లి
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఏషియన్ రాధిక - కాప్రా
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
మిరాజ్ సినిమాస్ - బాలానగర్
మిరాజ్ సినిమాస్ - చందానగర్
సినీటౌన్ - మియాపూర్
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
మూవీటైమ్ - అమీర్‌పేట
ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
స్కైమాల్ - సనత్‌నగర్
టివోలి - సికింద్రాబాద్
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
మూవీమ్యాక్స్ - మౌలాలి
జె.పి.సినిమాస్ - చందానగర్
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
వెంకటరమణ 70 - వరంగల్
PVR ఎస్2 - వరంగల్
ASIAN శ్రీదేవి - హన్మకొండ
శ్రీనివాస - కరీంనగర్
గీతా - నిజామాబాద్
PVR వేణుమాల్ - నిజామాబాద్
GHR కాంప్లెక్స్ - కోదాడ
PVR సినిమాస్ - ఆర్మూర్
AI తిరుమల - మహబూబ్‌నగర్

పట్నంవారానికి వస్తున్నాం

- వేలాదిమంది హైదరాబాద్ భక్తుల రాక
- నేటి సాయంత్రమే ధూళిదర్శనం
- బ్రహ్మోత్సవాల్లో ప్రధానఘట్టం
- సోమవారం పెద్దపట్నం, అగ్నిగుండాలు

రేపే కొమురవెల్లి మల్లన్న మొదటివారం జాతర

చేర్యాల, జనవరి 17 (ఆంధ్రజ్యోతి) : కొమురవెల్లి క్షేత్రం పట్నంవారానికి సిద్ధమైంది. మొదటి వారం జాతరతో మల్లన్న బ్రహ్మోత్సవాలలో ప్రధానఘట్టానికి తెరలేవనున్నది. నేటి సాయంత్రం హైదరాబాద్‌కు చెందిన వేలాదిమంది భక్తులు ఇంటిల్లిపాది తరలిరానున్నారు. లక్షలాది మంది వచ్చే మహాజాతర ప్రారంభానికి ఆలయ వర్గాలు ముమ్మర ఏర్పాట్లు చేపట్టారు.

పట్నంవారం అంటే...

సంక్రాంతి పర్వదినం తరువాత వచ్చే మొదటి ఆదివారాన్ని పట్నంవారంగా పిలుస్తారు. యాదవుల ఆడబిడ్డ అయిన మేడలాదేవీని మల్లన్న వివాహమాడిన నేపథ్యంలో యాదవులకు ఈవారం అత్యంత ప్రీతికరం. హైదరాబాద్‌కు చెందిన భక్తులు శనివారం ఇంటిల్లిపాదిగా కొమురవెల్లికి చేరుకుంటారు. కాళ్లు, చేతులు శుభ్రం చేసుకోకుండానే స్వామివారిని నేరుగా ధూళి దర్శనం చేసుకుంటారు. ఆదివారం పుణ్యస్నానమాచరించి, భక్తిప్రపత్తులతో బోనం తయారుచేయడానికి స్థానికంగానే కూరగాయలు, మట్టికుండలు కొనుగోలు చేస్తారు. సంప్రదాయబద్ధంగా మల్లన్నకు బెల్లంపాయసంతో బోనం తయారుచేసి పట్నంవేసి సహపంక్తి భోజనం చేస్తారు. స్వామివారిని దర్శించుకుని ఒడిబియ్యాలు సమర్పిస్తారు. సోమవారం హైదరాబాద్ యాదవ పూజారుల సంఘం ఆధ్వర్యంలో పెద్దపట్నం వేసి అగ్నిగుండాలను దాటుతారు. వంటినిండా పసుపు ధరించి స్వామివారి ఆవాహనంతో అగ్నిగుండాలలో చిందేసి తన్మయత్వం చెందుతారు.


భక్తులు వచ్చే లైన్‌లో ఏర్పాటు చేస్తున్న ఫెన్సింగ్

పార్కింగ్ ఏర్పాట్లు

కొమురవెల్లికి చేరుకునే మూడు మార్గాల్లో మల్లన్న చెరువు సమీప ప్రాంగణం, పెట్రోల్‌పంప్ ఎల్లమ్మ ఆలయం, ఆర్టీసీ బస్టాండు సమీపాల్లో పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేశారు. హుస్నాబాద్ ఏసీపీ సతీశ్ బందోబస్తు ఏర్పాట్లు పరిశీలించారు. ఆలయాధికారులతో మాట్లాడి పలు సూచనలు చేశారు. బారికేడ్లు, గ్యాలరీల ఏర్పాటు పనులును పరిశీలించారు.

లక్ష లడ్డూలు.. రూ.50 వేల వాటర్ బాటిళ్లు

భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నామని ఆలయ ఈవో రామాంజనేయులు తెలిపారు. త్వరితగతిన దర్శనమయ్యేలా సమన్వయంతో పనిచేస్తామన్నారు. రద్దీకి అనుగుణంగా లక్ష వరకు లడ్డూ ప్రసాదంతో పాటు పులిహోర తయారీకి చర్యలు తీసుకున్నామని తెలిపారు. క్యూలైన్లలో భక్తులకు తాగునీటిని అందించేందుకు రూ.50 వేల వాటర్ బాటిళ్లు సంసిద్ధం చేశామని, ఆలయ పరిసరాల్లో మిషన్ భగీరథ నల్లాలు అందుబాటులోకి తీసుకువస్తామని పేర్కొన్నారు. ఎప్పటికప్పుడు పారిశుధ్య చర్యలు తీసుకుంటామని చెప్పారు.



జోరుగా కటౌట్లు, ఫ్లెక్సీల ఏర్పాటు

పట్నంవారంతో పాటు జాతర సందర్భంగా ఆలయ రాజగోపుర ప్రాంగణం, పరిసరాలలో పలువురు ఎలాంటి అనుమతులు లేకుండా ఇష్టానుసారం భారీ కటౌట్లు, ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. గతానికి భిన్నంగా ఏర్పాటు చేయడం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఇదేమాదిరి నెలకొల్పిన ఫ్లెక్సీలు, కటౌట్లను అప్పటి అధికారులు తొలగించగా, ప్రస్తుతం ఎలాంటి చర్యలు తీసుకుంటారన్నది చూడాలి.

అండవై నిలిచే మాయమ్మ కొండపోచమ్మకు కోటి దండాలు.. కోరమీసాల కొమురెల్లి మల్లయ్యకు ముక్కోటి దండాలు.. అంటూ భక్తుల శరణుఘోషతో తీగుల్ నర్సాపూర్ క్షేత్రం మార్మోగనున్నది. ఈ ఆదివారం నుంచి కొమురెల్లి భక్తులు ఆనవాయితీగా కొండపోచమ్మ ఆలయానికి దారి కట్టనున్నారు. అమ్మవారికి మొక్కులు చెల్లించి వేడుకోనున్నారు. మూడు నెలల పాటు తల్లి సన్నిధి భక్తజన సందోహంగా మారనున్నది.


కొండపోచమ్మ ఆలయం

మాయమ్మా కొండపోచమ్మ.. కోటిదండాలు

రేపటి నుంచి జాతర ప్రారంభం
మూడు నెలల పాటు భక్తుల కోలాహలం
ముడుపు కట్టి.. బోనమెత్తి మొక్కుల సమర్పణ


కొండపోచమ్మతల్లి

జగదేవ్‌పూర్, జనవరి 17 (ఆంధ్రజ్యోతి) : జగదేవ్‌పూర్ మండల పరిధిలోని తీగుల్ నర్సాపూర్ గ్రామంలోని కొండపోచమ్మ ఆలయం ముస్తాబైంది. మూడు నెలల పాటు కొనసాగనున్న జాతర ఆదివారంతో ప్రారంభమై ఉగాది వరకు హోరెత్తనున్నది. హైదరాబాద్, సికింద్రాబాద్‌తో పాటు ఉమ్మడి వరంగల్, నల్గొండ, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల నుంచి భక్తులు వచ్చి అమ్మవారిని దర్శించుకుంటున్నారు.

రాజీవ్ రహదారి నుంచి 10 కి.మీ. దూరం

రాజీవ్ రహదారిపై కొడకండ్ల గ్రామం నుంచి కొండపోచమ్మతల్లి ఆలయం 10 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. పోచమ్మతల్లి కొమురవెల్లి మల్లన్నకు స్వయాన చెల్లెలని ప్రతీతి. మల్లన్న వరం ఇవ్వడంతో అమ్మవారు ఇక్కడ వెలిశారని నమ్మకం. కొమురవెల్లికి వచ్చిన భక్తులందరూ కొండపోచమ్మ ఆలయానికి వచ్చి అమ్మవారిని దర్శించుకోవడం ఆనవాయితీగా కొనసాగుతోంది. ఇక్కడి చెరువులో పుణ్యస్నానాలు ఆచరించి గుడి వద్ద ఉన్న చెట్టుకు ముడుపులు కడతారు. బోనం సమర్పించి మొక్కులు చెల్లిస్తారు. కొండపోచమ్మ జాతరలో హైదరాబాద్, సికింద్రాబాద్ భక్తులు నిర్వహించే లష్కర్ బోనాల ఊరేగింపు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది.

అన్ని ఏర్పాట్లు పూర్తి

భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఆలయ కార్యనిర్వహణ అధికారి రవికుమార్ తెలిపారు. గజ్వేల్-ప్రజ్ఞాపూర్, జనగామ డిపోల నుంచి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశారన్నారు. ఆది, సోమ, మంగళవారాల్లో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉందన్నారు. ఆలయం వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా చర్యలు చేపడుతున్నట్లు జగదేవ్‌పూర్ ఎస్‌ఐ చంద్రమోహన్ తెలిపారు.

మోదీని విడిచి కేజ్రీవాల్‌పై కాంగ్రెస్ విమర్శలు

- సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఎస్.వీరయ్య

సంగారెడ్డి రూరల్, జనవరి 17 (ఆంధ్రజ్యోతి) : ఢిల్లీలో ఎన్నికలు ఉన్నందున కాంగ్రెస్ పార్టీ మోదీని విడిచి కేజ్రీవాల్‌ను విమర్శిస్తున్నదని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఎస్.వీరయ్య ఎద్దేవా చేశారు. సంగారెడ్డిలోని కేవల్ కిషన్ భవన్‌లో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అవినీతి జరిగితే రుజువు చేసి కేటీఆర్‌పై చర్యలు తీసుకోవాలని, ప్రజల దృష్టికి మల్లించేందుకు కాంగ్రెస్ డ్రామాలాడుతోందని విమర్శించారు. రాష్ట్రంలో పాలన గాడితప్పిందన్నారు. సంగారెడ్డిలో నిర్వహించే రాష్ట్ర మహాసభల్లో రాష్ట్ర రాజకీయాలకు దిక్సూచిలా ఉంటాయని తెలిపారు. ఈ సమావేశంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు చుక్క రాములు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి జయరాజ్, మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

లింగాపూర్ ఐకేపీలో అవకతవకలపై విచారణ

ధూళిమిట్ట, జనవరి 17 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని లింగాపూర్ గ్రామంలో ఐకేపీ కేంద్రంలో అవకతవకలపై శుక్రవారం గ్రామ పంచాయతీ ఆవరణలో డీఆర్డీఏ విద్యాసాగర్ విచారణ చేపట్టారు. రూ.ఐదు లక్షల రూపాయలను తీర్మానాలు లేకుండానే చెక్కుల ద్వారా డ్రా చేసినట్లు ప్రాథమికంగా గుర్తించారు. ఈనెల 22న అన్ని రికార్డులను క్షుణంగా పరిశీలించాలని నిర్ణయించారు. అనధికారికంగా డబ్బు బదిలీ చేసినట్లు రుజువు అయితే చర్యలు తప్పవని డీఆర్డీఏ తెలిపారు. ఉన్నతాధికారులు స్పందించి మొత్తం వ్యవహారంపై విచారణ చేసి డబ్బును రికవరీ చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

దామరచెరువులో మహిళా గ్రూపు సభ్యుల ఆందోళన

రామాయంపేట, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): దామరచెరువు గ్రామ పరిధిలోని 30 మహిళా గ్రూపు సంఘాలకు చెందిన సభ్యులు కిస్తీల డబ్బు గోల్‌మాల్ జరిగిందంటూ శుక్రవారం ఆందోళన నిర్వహించారు. బ్యాంకు మిత్ర 14 గ్రూపుల నుంచి సేకరించిన డబ్బుల్లో కొంత బ్యాంకులో చెల్లించలేదని వారు మండిపడ్డారు. డబ్బే ఏదని అడిగితే వారం కిందట లక్షకుపైగా నగదును జమ చేసిందని, ఇంకా వాయిదా డబ్బు ఆమె వద్దే ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న సెంట్రల్ బ్యాంక్ మేనేజర్ భీముడు అక్కడికి చేరుకుని మహిళల ఎదుటే విచారణ చేపట్టారు. వెంటనే రికవరీ చేస్తామని హామీ ఇచ్చారు. రెండు మూడు రోజుల్లో చెల్లించకపోతే మళ్లీ ఆందోళన చేస్తామని మహిళా గ్రూపు సభ్యులు హెచ్చరించారు.

'ఆటో డ్రైవర్ల బతుకులు ఆగం'

జోగిపేట, జనవరి17 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు పథకం అమలు చేయడంతో ఆటో డ్రైవర్ల బతుకులు ఆగమాగమయ్యాయని, వారి కుటుంబాలు రోడ్డున పడ్డాయని భారత ప్రైవేటు ట్రాన్స్‌పోర్ట్ మజ్దూర్ మహాసంఘ్ (బీపీటీఎంఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి రవిశంకర్ అల్లూరి ఆవేదన చెందారు. శుక్రవారం జోగిపేటలో బీఎంఎస్ అనుబంధ తెలంగాణ ఆటో ట్యాక్సీ డ్రైవర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మొగులయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఆటోడ్రైవర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉచిత బస్సు పథకంతో ఆటోలో ప్రయాణికుల సంఖ్య పది శాతానికి పడిపోయిందన్నారు. అనేక మంది ఆటో డ్రైవర్లు ఉపాధి కోల్పోయారన్నారు. ఆర్థిక బాధలు తట్టుకోలేక ఆత్మహత్యకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వమే వారికి ప్రత్యామ్నాయ మార్గమన్నా చూపాలని డిమాండ్ చేశారు.





జోగిపేటలోని ఆర్టీసీ బస్టాండ్‌లో రద్దీ, ధ్వంసమవుతున్న ప్లాట్‌ఫాం

కిక్కిరిసి.. సౌకర్యాలు మరిచి

అధ్వానంగా మారిన జోగిపేట బస్టాండ్


ప్లాట్‌ఫాంపై తొలగించని చెత్త


బస్సుల రాకపోకలకు అడ్డంగా నిలిపి ఉంచిన బైకులు

జోగిపేట, జనవరి 17 (ఆంధ్రజ్యోతి) : అందోలు నియోజకవర్గ కేంద్రమైన జోగిపేటలోని ఆర్టీసీ బస్టాండ్ అధ్వానంగా మారింది. ప్రతీ రోజూ 150కిపైగా బస్సులు, 150 ప్రాంతాలకుపైగా రాకపోకలతో కిక్కిరిసి ఉండే ఈ బస్టాండ్ సౌకర్యాలకు నోచుకోవడం లేదు. అటు మెదక్, ఇటు సంగారెడ్డి జిల్లా కేంద్రాలకు మధ్యలో ఉండడంతోపాటు కామారెడ్డి జిల్లా, పొరుగునే ఉన్న మహారాష్ట్రలోని నాందేడ్, నర్సి, డెగ్లూర్ తతదితర పట్టణాల నుంచి వచ్చే ప్రయాణికులకు జోగిపేట బస్టాండ్ ట్రాన్సిట్ హబ్‌గా ఉంటోంది. అందోలు, నర్సాపూర్ నియోజకవర్గాలకు చెందిన సుమారు 70 గ్రామాలు, జోగిపేటకు చుట్టుపక్కలా ఉండగా, వారంతా నిత్యం వస్తువుల కొనుగోలు, పనుల కోసం జోగిపేటకు వచ్చివెళ్తుంటారు. విద్యార్థులు, ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలకు చెందిన ఉపాధ్యాయులు, ఉద్యోగులు విధి నిర్వహణ నిమిత్తం ఆర్టీసీ బస్సుల్లో జోగిపేటకు రాకపోకలు సాగిస్తుంటారు. ప్రతి రోజూ సుమారు 3వేల మందికిపైగా ప్రయాణిస్తారు. దీంతో ఉదయం, సాయంత్రం వేళల్లో బస్టాండ్ కిక్కిరిసిపోతుంది. బస్టాండ్‌లో 20 ఏళ్ల క్రితం అప్పటి అవసరాల మేరకు నిర్మించిన నాలుగు ప్లాట్‌ఫామ్‌లే ఉన్నాయి. ఒక్కసారి నాలుగు కంటే ఎక్కువ బస్సులు వస్తే నిలపడానికి స్థలం ఉండడం లేదు. ప్రయాణికులు కూర్చునేందుకు సరిపడా కుర్చీలు లేవు. బస్టాండ్ వెనుక ప్రాంతం అంతా కూరగాయల మార్కెట్ విస్తరించి ఉండడంతో, అక్కడ మిగిలిన, కుళ్లిన కూరగాయలకు తోడు పరిసర ప్రాంతాల్లోని వ్యాపారులంతా తమ దుకాణాల్లోని చెత్తను బస్టాండ్‌లోని ఓ మూలలో వేస్తుండడంతో అధ్వానంగా తయారైంది. ప్లాట్‌ఫామ్‌కు ఆనుకుని మూత్రశాలలను నిర్మించడంతో దుర్గంధం వ్యాపిస్తోంది. అసలే ఇరుకైన ప్రాంతంలో బస్టాండ్ కొనసాగుతోందంటే అదనంగా బైక్ స్టాండ్‌ను నిర్మించారు. వాహనాలను బస్టాండ్‌లోని ఖాళీ ప్రాంతంలోనే నిలుపుతుండడంతో బస్సులు వచ్చేందుకు, వెళ్లేందుకు ఇబ్బంది తప్పడం లేదు. నియోజకవర్గానికి ప్రాతినిథ్యం వహిస్తున్న రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ బస్టాండ్‌ను పట్టించుకుని మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

దర్గాలో 27 గంటల పాటు అఖండ భజన

జోగిపేట, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): అక్సాన్‌పల్లి గ్రామంలోని వట్‌పల్లి ఖ్వాజా దర్గాలో నిర్వహిస్తున్న 27 గంటల అఖండ భజన శుక్రవారంతో ముగిసింది. గురువారం ఉదయం మొదలైన ఈ అఖండ భజనను, వట్‌పల్లి ఖ్వాజా దర్గా అనువంశిక ధర్మకర్త హసన్‌దాస్ సజ్జాద్ (ముకుందరావు కులకర్ణి) ప్రారంభించారు. శుక్రవారం మధ్యాహ్నం అఖండ భజనను తిరిగి ఆయననే పరిసమాప్తి చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ శేరి జగన్మోహన్‌రెడ్డి, జోగిపేట మార్కెట్ కమిటీ చైర్మన్ మత్త జగన్మోహన్‌రెడ్డి, అక్సాన్‌పల్లి సొసైటీ చైర్మన్ జీఆర్ నరేందర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ సభ్యుడు రమేశ్, మాజీ ఏజీపీ హరినారాయణవర్మ, మాజీ సర్పంచ్ రాంరెడ్డి, భక్తులు మొగులయ్యగౌడ్ చిస్తీ, కిష్టయ్యగౌడ్ చిస్తీ, అంజయ్య చిస్తీ, భక్తులు పాల్గొన్నారు.


భజన పరిసమాప్తిలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు

క్రైం కార్నర్

తండ్రి చేతిలో కొడుకు హతం

మద్యానికి బానిసై వేధింపులు.. నిద్రిస్తుండగా పొడిచి చంపిన తండ్రి


మాదాసు శ్రీకాంత్(ఫైల్)

మనోహరాబాద్, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): మద్యానికి బానిసగా మారి వేధిస్తుండడంతో కన్నతండ్రే కొడుకును హతమార్చాడు. ఈ ఘటన మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం లింగారెడ్డిపేట్ గ్రామంలో చోటుచేసుకున్నది. సీఐ రంగాకృష్ణ, ఎస్‌ఐ సుభాష్‌గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. మనోహరాబాద్ మండలం లింగారెడ్డిపేట్ గ్రామానికి చెందిన మాదాసు ప్రమీల, దుర్గయ్య దంపతుకు ఇద్దరు కుమారులు, కుమార్తె ఉంది. కూతురు వివాహం జరిగింది. కుమారులిద్దరికీ ఇంకా వివాహాలు కాలేదు. పెద్దకుమారుడు నవీన్‌కుమార్ ప్రైవేటు పరిశ్రమలో పనిచేస్తుండగా, చిన్నకుమారుడు శ్రీకాంత్ కారు డ్రైవింగ్ చేస్తుంటాడు. దుర్గయ్య దర్జీ పనిచేస్తుంటాడు. చిన్నకుమారుడు రోజూ మద్యం తాగివచ్చి తల్లిదండ్రులతో గొడవపడుతుండేవాడు. రోజులాగే గురువారం రాత్రి మద్యం తాగివచ్చి తల్లిదండ్రులను వేధించాడు. అనంతరం ఇంట్లోనే నిద్రపోయాడు. శ్రీకాంత్ తీరుతో విసిగిపోయిన తండ్రి దుర్గయ్య నిద్రిస్తున్న కుమారుడి కళ్లలో కారం చల్లి, కత్తితో మెడపై, తలపై పొడిచి హత్య చేశాడు. ఉదయం పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి లొంగిపోయాడు. తూప్రాన్ సీఐ రంగాకృష్ణ, మనోహరాబాద్ ఎస్‌ఐ సుభాష్‌గౌడ్ కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టారు. నిందితుడిని అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించారు.

షార్ట్‌సర్య్కూట్‌తో కిరాణా దుకాణం దగ్ధం

- రూ.2 లక్షల నష్టం



పంచగామలో దగ్ధమైన కిరాణా దుకాణం, కాలిన నోట్లు

నారాయణఖేడ్, జనవరి 17(ఆంధ్రజ్యోతి): ఖేడ్ మండల పరిధిలోని పంచగామలో శుక్రవారం తెల్లవారుజామున విద్యుత్ షాట్‌సర్య్కూట్‌తో కిరాణా దుకాణం దగ్ధమై రూ.2 లక్షల ఆస్తి నష్టం జరిగినట్లు గ్రామస్థులు తెలిపారు. స్థానికుల వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన తెనుగు శంకర్ గ్రామంలోని తన ఇంటి వద్ద షెడ్డు ఏర్పాటు చేసుకుని కిరాణ దుకాణం నడుపుతూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. శుక్రవారం తెల్లవారుజామున షెడ్ లోంచి మంటలు రావడాన్ని గుర్తించిన కుటుంబీకులు షటర్ తెరచి మంటలు ఆర్పే ప్రయత్నం చేయగా ఆలోపే షెడ్డులోని సామగ్రి పూర్తిగా కాలిపోయింది. దీంతో రూ.50 వేల విలువ చేసే కిరాణ సామగ్రి, ఫ్రిజ్, రూ.లక్ష నగదుతోపాటు, డ్వాక్రా గ్రూప్ లీడర్ అయిన శంకర్ తల్లి బ్యాంకులో రుణవాయిదా చెల్లించడానికి సభ్యులు వద్ద వసూలు చేసి ఉంచిన రూ.50 వేల నగదు నోట్లు కాలిపోయాయి. మొత్తం రూ.2 లక్షల నష్టం జరిగిందని బాధితుడు వాపోయాడు.

మతిస్థిమితం లేని మైనర్‌కు గర్భం

హత్నూర, జనవరి 17: హత్నూర మండల పరిధిలోని ఓ గ్రామానికి చెందిన ఓ మైనర్ (16) గర్భం దాల్చింది. ఆ బాలికకు మాటలు సరిగ్గా రాకపోవడంతో పాటు మతిస్థిమితం లేదు. ఇదే అదునుగా భావించి ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు ఆమెపై లైంగిక దాడికి పాల్పడడంతో గర్భం దాల్చినట్టు తెలిసింది. ఈ విషయం బాలిక తల్లిదండ్రులు జిల్లా వైద్యాధికారులను ఆశ్రయించి సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు గ్రామస్థుల ద్వారా తెలిసింది.

గ్రీన్ బడ్జెట్ నిధులు హాంఫట్

- సదాశివపేట బల్దియాలో హరితహారం సొమ్ము స్వాహా!

సదాశివపేట, జనవరి 17 : (ఆంధ్రజ్యోతి) : సదాశివపేట బల్దియాలో అభివృద్ధి పేరిట భారీగా నిధులు ఖర్చు చేయడం, బిల్లులు డ్రా చేయడం, లేని పనులకు రికార్డులు సృష్టించి ఖజానా ఖాళీ చేస్తున్న ఆరోపణలను 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక కథనాలతో వెలుగులోకి తీసుకువచ్చిన విషయం తెలిసిందే. అయితే, అధికారులు, పాలకవర్గం చేసిన మరో నిర్వాహకం తెర మీదకు వచ్చింది. గ్రీన్ బడ్జెట్ నిధులను గల్లంతు చేశారు. హరితహారం పేరుతో నాటని మొక్కలకు భారీగా బిల్లులు డ్రా చేసుకుని నిధులు స్వాహా చేశారు. 2024 జూన్ 22వ తేదీన నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో కౌన్సిలర్ల ఆమోదం కోసం 116 అంశాలతో రూపొందించిన ఎజెండాలో వేర్వేరుగా ప్రతిపాదనలు చేసి హరితహారం పేరుతో బిల్లులు పెట్టుకోవడం, ఆ బిల్లులకు పాలకవర్గం ఆమోదం తెలపడం పలు అనుమానాలకు తావిస్తున్నది. మొక్కల సంరక్షణ చేపట్టినట్లు రూ.65 లక్షల బిల్లులు పెట్టడం గమనార్హం. ఇంత ఖర్చు చేసినా పట్టణంలో పచ్చదనమేమి కంటికి కనిపించకపోవడం కొసమెరుపు. సమీకృత మున్సిపల్ కార్యాలయం ఆవరణలో ఇంజనీర్ కార్యాలయం ఎదుట కొత్తగా నిర్మించిన మిషన్ భగీరథ ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ కింద మొక్కలకు సపోర్టింగ్‌గా పెట్టే కర్రలు నిరుపయోగంగా పడి ఉన్నాయి. హరితహారం కార్యక్రమంలో పట్టణంలో వేలల్లో, లక్షల్లో మొక్కలే నాటితే.. వాటికి సపోర్టింగ్‌గా ఉంచాల్సిన కర్రలు ఎలా మిగిలిపోయాయనేది ప్రశ్నార్థకంగా మారింది. హరితహారం, గ్రీన్‌బడ్జెట్ నిధులు దుర్వినియోగం అవుతున్నట్టు కర్రలే సాక్ష్యంగా నిలుస్తున్నాయి. హరితహారం కార్యక్రమం అమలుపై సమగ్ర విచారణ జరపాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.


నిరుపయోగంగా పడిఉన్న వేల సంఖ్యల్లోని మొక్కల సపోర్టింగ్ కర్రలు

టీచర్ల మ్యూచువల్ బదిలీ దరఖాస్తుల జాబితా విడుదల

సంగారెడ్డి అర్బన్, జనవరి 17(ఆంధ్రజ్యోతి) : ఉపాధ్యాయుల మ్యూచువల్ బదిలీలకు తుది అడుగులు పడుతున్నాయి. 317 జీవో కారణంగా ఇతర జిల్లాలకు బదిలీ అయిన టీచర్లు సొంత జిల్లాలకు వచ్చేందుకు మంత్రివర్గ ఉపసంఘం అవకాశం కల్పించిన విషయం విధితమే. ఇందులో భాగంగా మ్యూచువల్ బదిలీలు కోరుకునే ఇరువురి నుంచి దరఖాస్తులు కూడా స్వీకరించిన విషయం తెలిసిందే. ఈ దరఖాస్తుల తుది జాబితాను డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ విడుదల చేసింది. వీటిని పరిశీలించి ఈ నెల 22 వరకు తుది జాబితా పంపాలని డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్(డీఎస్సీ) డీఈవోలను ఆదేశించింది. దీంతో మ్యూచువల్ బదిలీలకు దరఖాస్తు చేసుకున్న 26 మంది ఉపాధ్యాయుల దరఖాస్తులను ఒకట్రెండు రోజుల్లో వెరిఫై చేసి డీఎస్సీకి పంపనున్నట్లు సంగారెడ్డి డీఈవో వెంకటేశ్వర్లు తెలిపారు.

బీసీ స్టడీ సర్కిల్‌లో ఉచిత శిక్షణ

సంగారెడ్డి అర్బన్, జనవరి 17(ఆంధ్రజ్యోతి) : సంగారెడ్డిలోని బీసీ స్టడీ సర్కిల్‌లో వచ్చే నెల 15 నుంచి ఆర్ఆర్‌బీ, ఎస్ఎస్‌సీ, బ్యాంకింగ్ రిక్రూట్‌మెంట్ ఫౌండేషన్ కోర్సులకు ఉచిత కోచింగ్ ఇవ్వనున్నట్లు స్టడీ సర్కిల్ డైరెక్టర్ టి.ప్రవీణ్ ప్రకటనలో తెలిపారు. అర్హులైన సంగారెడ్డి, మెదక్ జిల్లాల అభ్యర్థులు ఈ నెల 20 నుంచి ఫిబ్రవరి 9 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. వివరాలకు 9949592991 నంబర్‌ను సంప్రదించాలని పేర్కొన్నారు.

నేడు నవోదయ ప్రవేశ పరీక్ష

నర్సాపూర్, జనవరి 17(ఆంధ్రజ్యోతి): నేడు నిర్వహించే జవహర్ నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్షకు నర్సాపూర్‌లో రెండు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు క్లస్టర్ అధికారి రవి, బ్లాక్ లెవల్ అధికారి తారాసింగ్ తెలిపారు. శుక్రవారం ఆ కేంద్రాలను పరిశీలించిన వారు మాట్లాడుతూ ఉదయం 11 గంటల నుంచి 1.30 వరకు నిర్వహించే ఈ పరీక్షకు అర్ధగంట ముందే విద్యార్థులు చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం విఠల్, ఉపాధ్యాయులు సామ్యానాయక్, శ్రీనివాస్, స్వామి, సుధాకర్, పరమేశ్వరీ తదితరులు పాల్గొన్నారు.

అట్రాసిటీ కేసుపై విచారణ

హవేళిఘణపూర్, జనవరి17,(ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని నాగాపూర్ గ్రామంలో ఇటీవల కులం పేరుతో దూషించాడనే ఫిర్యాదుతో తూప్రాన్ డిఎస్పీ వెంకట్‌రెడ్డి శుక్రవారం గ్రామంలో విచారణ చేశారు. గ్రామానికి ఓ మహిళ ఇదే గ్రామానికి చెందిన చింత దుర్గేష్‌ను కులం పేరుతో దూషించారని ఆరోపిస్తూ ఈ నెల 15న పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు. ఈ మేరకు తూప్రాన్ డీఎస్పీ వెంకట్‌రెడ్డి, మెదక్ రూరల్ సీఐ రాజశేఖర్ రెడ్డి విచారణ చేశారు. వారి వెంట ఎస్సై సత్యనారాయణ ఉన్నారు.

21 నుంచి గ్రామసభలు

కోహీర్, జనవరి 17 (ఆంధ్రజ్యోతి) ప్రభుత్వ పథకాలకు లబ్ధిదారుల ఎంపిక కోసం ఈనెల 21 నుంచి 24 వరకు మండలంలోని ఆయా గ్రామాలలో గ్రామసభలను నిర్వహించనున్నట్లు కోహీర్ ఎంపీడీవో భారతి, ఎంపీవో వినోద్‌కుమార్‌లు తెలిపారు. 21న బిలాల్‌పూర్, చింతలఘట్టు గురుజువాడ, కొత్తూరు (డి), నాగిరెడ్డిపల్లి, రాజనెల్లి, 22న దిగ్వాల్, కోహీర్, మాచిరెడ్డిపల్లి, మద్రి, పైడిగుమ్మల్, 23న బడంపేట, గొటిగర్‌పల్లి, కవెల్లి, పీచేర్యాగడి తండా, సిద్దాపూర్‌తండా , వెంకటాపూర్, 24న ఖానాపూర్, కొత్తూరు (కె), పర్శపల్లి, పీచేర్యాగడి, పోతిరెడ్డిపల్లి, సజ్జాపూర్ గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

CHANGE OF NAME

ఇందుమూలముగా తెలియజేయుట ఏమనగా నా యొక్క పూర్వ పేరు **లోంకే రాంచెందర్ తండ్రి నర్సుగోండ** నివాసం: నాగల్‌గిద్దా కలదు. అయితే నేను నా యొక్క పేరును **లోంకె చంద్రప్ప తండ్రి నర్సుగోండ,** అని జాతకం ప్రకారం పేరు మార్చుకున్నాను.

PUBLIC NOTICE

The General Public is hereby inform that **M/S ABBASANI MANGAMMA W/O ABBASANI MALLESH** at H.NO 2-96 VILLAGE PEDDA GOTTIMUKKALA, MANDAL SHIVAMPET, DIST MEDAK, Telangana State. 502313. My Client SHRIRAM FINANCE LTD. NARSAPUR MEDAK Branch, Medak Dist with a Requesting to advance of Loan by Mortgaging her Property.

DESCRIPTION AND LOCATION OF THE PROPERY

All That the bearing TOTAL extent: 121 SQ SYDS PEDDA GOTTIMUKKULA **Bounded by: North: OPEN PLACE OF VENDOR, South; 76 WIDE ROAD, East; OPEN PLACE OF VENDOR, West: OPEN PLACE OF VENDOR** Of my client if any person. / Institution if having objections, Claims interest disputed for the above, intended transaction he / she / they may contact the undersign with document proof substantiating his/her / their objections claims details if disputes etc., within (3) days from the date of publication please take notice that if no objection claims are received within period prescribed above. My client will proceed with transaction as if there no III party claims objections disputed in respect of above said property and thereafter no claims objections disputes will be entertained.

Sd/- B GANESH , Advocate,
9666586876
MEDAK Dist - 502110.

PUBLIC NOTICE

The General Public is hereby inform that **Mr SOMANNAGARI KALYAN GOUD S/O SHEKAR GOUD** at H.NO 2-6/3/2 LAXMINAGAR SURARAM, MEDCHAL DIST, Telangana State. 500055. My Client SHRIRAM FINANCE LTD. NARSAPUR MEDAK Branch, MEDCHAL Dist with a Requesting to advance of Loan by Mortgaging his Property.

DESCRIPTION AND LOCATION OF THE PROPERTY

All That the bearing TOTAL extent:160.05 SQ SYDS RATHANAPUR OF **Bounded by: North: GRAM PANCHAYATHI ROAD, South; HOUSE OF SOMANNAGARI RAMESH ROAD, East; HOUSE OF SOMANNAGI RAMESH GOUD AND VEERA SWAMY GOUD,West: GRAM PANCHAYATHI ROAD** Of my client if any person. / Institution if having objections, Claims interest disputed for the above, intended transaction he / she / they may contact the undersign with document proof substantiating his / her / their objections claims details if disputes etc., within (3) days from the date of publication please take notice that if no objection claims are received within period prescribed above. My client will proceed with transaction as if there no III party claims objections disputed in respect of above said property and thereafter no claims objections disputes will be entertained.

Sd/- B GANESH , Advocate,
9666586876
MEDAK Dist - 502110.

వరుస చోరీలతో హడల్

- పది రోజుల్లో ఐదు దొంగతనాలు
- భయాందోళన వ్యక్తం చేస్తున్న ప్రజలు

కొల్చారం, జనవరి 17 (ఆంధ్రజ్యోతి) : కొల్చారం మండలంలో చోటుచేసుకుంటున్న వరుస దొంగతనాలతో ప్రజలు హడలెత్తిపోతున్నారు. గత పది రోజుల్లోనే ఐదు చోరీలు జరగడంపై జనం భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. గత నెల 30న రాంపూర్ అన్నపూర్ణ రైస్ మిల్‌లో రూ.40వేలు చోరీ చేశారు. దుండగులు మాస్కులు ధరించి కత్తులు, రాడ్లతో వచ్చి దొంగతనాలకు పాల్పడడం సీసీ కెమెరాల్లో రికార్డు అయ్యింది. ఆ తరువాత మూడు రోజులకు రంగంపేట వైన్స్‌లో సీసీ కెమెరాల వైర్లను కట్ చేసి అందులోకి చొరబడి రూ.70వేల నగదు ఎత్తుకెళ్లారు. రంగంపేట గ్రామంలో సీసీ కెమెరాలు ఉన్నా దుండగులు మాస్కులు ధరిస్తుండడంతో వారిని గుర్తించడం పోలీసులకు సవాలుగా మారింది. అర్ధరాత్రి మండల కేంద్రమైన కొల్చారం పోలీస్‌స్టేషన్‌కు కూతవేటు దూరంలో ఉన్న రేణుకా ఎల్లమ్మ ఆలయంలో అమ్మవారి ముక్కు పోగు తో పాటు హుండీలోని నగదును దోచుకెళ్లారు. అలాగే రాంపూర్ యనగండ్ల రేణుకా ఎల్లమ్మ ఆలయంలో బంగారు ముక్కు పోగుతో పాటు వెండి కిరీటం దొంగలించారు. పోలీసులు నిఘా కొరవడడంతోనే వరుస దొంగతనాలు జరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. రాత్రిపూట పోలీసులు పెట్రోలింగ్ నిర్వహించకపోవడంతో దుండగులు యథేచ్ఛగా తమ పని చేసుకుని బయటపడుతున్నారని మండిపడుతున్నారు. మండలంలోని బోరుబావుల వద్ద వైర్లు, ట్రాన్స్‌ఫార్మర్ల నుంచి ఆయిల్ చోరీకి గురవుతున్నది. రాంపూర్ ఎల్లమ్మ ఆలయంలో దొంగతనానికి పాల్పడిన వ్యక్తిని మెదక్ మండలం మాచవరం శివారులో గ్రామస్థులు పట్టుకొని పోలీసులకు అప్పజెప్పారు. ఐదు దొంగతనాల్లో పోలీసులు ఇప్పటివరకు ఒకటి కూడా రికవరీ చేయకపోవడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా గట్టి నిఘా ఏర్పాటు చేసి దొంగతనాలను నివారించాలని ప్రజలు కోరుతున్నారు.


చోరీకి పాల్పడుతూ సీసీ కెమెరాకు చిక్కిన దుండగులు


దుండగులు పగులగొట్టిన రాంపూర్‌లోని రేణుకా ఎల్లమ్మ ఆలయం తలుపులు

గ్రామాల సమగ్రాభివృద్ధే ధ్యేయం

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి
- జిన్నారం, గుమ్మడిదలలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం


వావిలాలలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

జిన్నారం, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): గ్రామాల సమగ్రాభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్నామని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జిన్నారం మండలంలోని పది గ్రామ పంచాయతీలలో రూ.3.90 కోట్లతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ఆయన ప్రారంభ, శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పనులలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని తెలిపారు. కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, మాజీ ఎంపీపీ రవీందర్‌గౌడ్, నాయకులు వడ్డె కృష్ణ, శ్రీకాంత్‌రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, ఖదీర్, శివరాజ్, ప్రభాకర్‌రెడ్డి, రవీందర్, గంగు రమేష్, మహేష్, రాజు గౌడ్, తహసీల్దార్ భిక్షపతి, ఎంపీడీవో అరుణ, ఆయా గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

సీసీ రోడ్లకు శంకుస్థాపన

గుమ్మడిదల, జనవరి 17 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రమైన గుమ్మడిదలలో రూ.40 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతి గ్రామం అభివృద్ధికి ప్రతీకగా నిలిచే విధంగా కృషి చేస్తానన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పూర్తి పారదర్శకతతో సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో సీజీఆర్ ట్రస్టు చైర్మన్ చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పుట్ట పుట్టా నర్సింగరావు మాజీ జడ్పీటీసీ కుమార్ గౌడ్, మాజీ ఎంపీటీసీ నాగేందర్ గౌడ్ సీనియర్ తాజా మాజీ ప్రజాప్రతినిధులు, నాయకుల పాల్గొన్నారు.

బ్యాంకుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

- జిల్లా ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి

మెదక్ అర్బన్, జనవరి 17(ఆంధ్రజ్యోతి): సీసీ కెమెరాలను విధిగా ఏర్పాటు చేసుకోవాలని ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి బ్యాంకు మేనేజర్లకు సూచించారు. శుక్రవారం పట్టణ పోలీస్ స్టేషన్‌లో బ్యాంకు మేనేజర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భద్రతా సిబ్బందిని అప్రమత్తం చేయడంతోపాటు చొరబాట్లను గుర్తించడానికి ఆధునిక అలారం వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలన్నారు. బ్యాంకుల చుట్టూ ఎవరైనా అనుమానస్పదంగా తిరుగుతున్నట్లు కనిపిస్తే వెంటనే పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలన్నారు. సమావేశంలో పట్టణ సీఐ నాగరాజు, బ్యాంకు మేనేజర్లు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి

నేడు డయల్ యువర్ డీఎం

జహీరాబాద్, జనవరి17(ఆంధ్రజ్యోతి) : జహీరాబాద్ పట్టణంలోని ఆర్టీసీ డిపోలో శనివారం డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహించనున్నట్లు జహీరాబాద్ డిపో మేనేజర్ జాకీర్‌హుస్సేన్ తెలిపారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు నిర్వహించే ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సమస్యలపై ఫిర్యాదు చేయవచ్చన్నారు. వినియోగదారులు 9959226269 నంబరుకు ఫోన్‌చేయాలని పేర్కొన్నారు.

ఉద్యోగులు సంఘటితంగా ముందుకు సాగాలి

- బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చంద్రశేఖర్ గౌడ్

మెదక్ అర్బన్, జనవరి 17(ఆంధ్రజ్యోతి): బీసీ ఉద్యోగులు అన్ని వర్గాల ఉద్యోగ, ఉపాధ్యాయులను సంఘటిత పరిచి ముందుకు సాగాలని బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు చంద్రశేఖర్ గౌడ్ పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవన్‌లో ఏర్పాటు చేసిన జిల్లా కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. జనాభా దామాషా ఆధారంగా రిజర్వేషన్లు, నియామకాలతోపాటు పదోన్నతులు బీసీకు వర్తించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా హడక్ కమిటీను ఏర్పాటు చేశారు. కన్వీనర్‌గా ప్రసన్నకుమార్‌గౌడ్, కో కన్వీనర్‌గా మహేందర్‌గౌడ్ నియమితులయ్యారు. అనంతరం బీసీ ఉద్యోగుల సంఘం మెదక్ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా కృష్ణ, కార్యదర్శిగా యాదగిరి గౌడ్, కోశాధికారిగా శేషాచారి, ఉపాధ్యక్షులుగా రాజశేఖర్, శ్రీజ్యోతి, రవి, సత్యం, నరేందర్‌గౌడ్, జాయింట్ సెక్రటరీలుగా యాదగిరి, సంతోష్‌కుమార్, యాదయ్య, రమేష్, చంద్రశేఖర్ తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రమా, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం


రాజు (ఫైల్)

చిలప్‌చెడ్ జనవరి 17 (ఆంధ్రజ్యోతి): వ్యక్తి అదృశ్యమైన సంఘటన మండల పరిధిలోని చండూరు గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చండూరు గ్రామానికి చెందిన నత్తెనొల్ల రాజు(30) గురువారం ఉదయం ఎవరికి చెప్పకుండా బైక్‌పై బయటికెళ్లి తిరిగిరాలేదు. బంధుమిత్రుల వద్ద వెతికినా ఆచూకీ లభించలేదు. భార్య శ్రీలత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

లే ఆఫ్‌తో రోడ్డున పడిన కార్మికులు : సీఐటీయూ

సంగారెడ్డి రూరల్, జనవరి 17 (ఆంధ్రజ్యోతి) : సడన్‌గా లే ఆఫ్‌తో ప్రకటించడంతో కార్మికులు రోడ్డున పడ్డారని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు చుక్క రాములు అన్నారు. వెంటనే లే ఆఫ్‌ను ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూబీ యాజమాన్యం ప్రభుత్వం తమకు రూ.900 కోట్లు బకాయి ఉన్నదని, బీర్ల రేట్లు కూడా పెంచడం లేదన్న కారణంతో ఉన్నపలంగా ఉత్పత్తిని నిలిపివేసి పర్మినెంట్ కార్మికులకు లేఆఫ్ ప్రకటించడంపై మండిపడ్డారు. వెంటనే దీన్ని ఎత్తివేసి కార్మికులను ఆదుకోవాలని, లేని పక్షంలో తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. అనంతరం కలెక్టరేట్ ఏవో పరమేశంకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మల్లేశం, సాయిలు, యాదగిరి, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు చుక్క రాములు

PUBLIC NOTICE

The General public is hereby informed that our clinet Shriram Finance Limited Gajwel Branch, Siddipet Dist is dealing with financing business in the course of business Smt. Cheruvu Kommu Jaya, W/o. Cheruvukommu Ravi, approached our client for finance and accepted to deposit her title deeds in respet of her property i.e., All that the part and parcel of the Plot No.159, admeasuring 200 Sq.yards or 167.22 Sq.mtrs, in Survey Nos.28/1A2/A, Situated at Hussainpur Village, Toopran Mandal, Medak District, under Toopran Municipality and Bounded as follows:- **NORTH**: Plot No.158, **SOUTH** : Plot No.160, **EAST** : Plot No.163, **WEST**: 18 Feet Wide Road.

towards security for the loan availed by him. If any person or persons having any claim, right, title or interest in the above said property may approach the undersigned within 7 days from the date of this publication or else our clinet will proceed with the transaction.

Sd/- S.SRINIVAS RAO, Advocate
H.No.2-19-79/A/10/A, Balaji Enclave Extn, East Kalyanpur, Uppal, Hyderabad.
Cell: 9948104019

PUBLIC NOTICE

The General public is hereby informed that our clinet Shriram Finance Limited Gajwel Branch, Siddipet Dist is dealing with financing business in the course of business Sri. Chunchu Narsimlu, S/o. Chunchu Venkata Swamy, approached our client for finance and accepted to deposit his title deeds in respet of his property i.e., All that the House bearing No.3-29/ Part, admeasuring 106 Sq.yards or 88.62 Sq.mtrs, Situated at Ramanthapur (Lingareddi pally) Village, Masaipet Mandal, Medak District and Bounded as follows:- **NORTH**: Open Place of Jhony, **SOUTH** : Road, **EAST**: Open Place of Mallamma (Vendor), **WEST**: Open Place of Uppala Shanker

towards security for the loan availed by him. If any person or persons having any claim, right, title or interest in the above said property may approach the undersigned within 7 days from the date of this publication or else our clinet will proceed with the transaction.

Sd/- S.SRINIVAS RAO, Advocate
H.No.2-19-79/A/10/A, Balaji Enclave Extn, East Kalyanpur, Uppal, Hyderabad.
Cell: 9948104019


అల్లాదుర్గం : కాయిదంపల్లి శివారులో సర్వే నిర్వహిస్తున్న అధికారులు

ఊరూరా జోరుగా సర్వే

న్యూస్ నెట్‌వర్క్, జనవరి 17(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం చేపడుతున్న నూతన పథకాలపై గ్రామాల్లో అధికారులు చేపడుతున్న సర్వే జోరుగా సాగుతున్నది. ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డులు, రైతు భరోసా, రైతు ఆత్మీయ భరోసా తదితర పథకాలకు సంబంధించి అధికారులు ఊరూరా తిరుగుతూ సర్వే చేపడుతున్నారు. వ్యవసాయ, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా నిర్వహిస్తున్న సర్వేలో ఎలాంటి తప్పిదాలు లేకుండా పకడ్బందీగా వివరాలు సేకరిస్తున్నారు. శుక్రవారం మెదక్, సంగారెడ్డి జిల్లాలోని పెద్దశంకరంపేట మండలం, జిన్నారం, మనూరు, నాగల్‌గిద్ద, జహీరాబాద్, మొగుడంపల్లి, చేగుంట, తూప్రాన్, వెల్దుర్తి, అల్లాదుర్గం, నిజాంపేట, చిన్నశంకరంపేట, మునిపల్లి, హత్నూర, మాసాయిపేట మండలాల్లోని పలు గ్రామాల్లో సర్వే నిర్వహించారు. ఆయా గ్రామాలను జిల్లా ఉన్నతాధికారులు సందర్శించి సర్వే తీరును పర్యవేక్షించారు.

అల్లాదుర్గంలో డప్పులతో ర్యాలీ

అల్లాదుర్గం,జనవరి 17. (ఆంధ్రజ్యోతి) : ఎస్సీ వర్గీకరణ కోసం ఎంతో కాలంగా పోరాడుతున్న తమ ఆశయాన్ని నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం అల్లాదుర్గంలో మాదిగలు ర్యాలీ చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు బసనగారి బలరాం ఆధ్వర్యంలో డప్పులు కొడుతూ ముందుకు సాగారు. కార్యక్రమంలో సోషల్ మీడియా కోఆర్డినేటర్ జైపాల్, నాయకులు బాలకిషన్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలను పాటించాలి

- రోడ్డు భద్రత నియమాలపై పోలీసుల అవగాహన

కోహీర్, జనవరి 17 (ఆంధ్రజ్యోతి) : ట్రాఫిక్ నిబంధనలను విధిగా పాటించాలని పోలీసులు వాహనదారులకు సూచించారు. మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామ శివారులోని గ్లోబల్ గ్రీన్ పరిశ్రమ కార్మికులకు శుక్రవారం కోహీర్ ఎస్ఐ గోపతి సతీష్ రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పరిశ్రమ అధికారులు జేఎస్ రావు, నెహ్రూ రమేష్, వెంకటేశ్వర్లు, కార్మికులు తదితరులు ఉన్నారు.

● రేగోడు : రేగోడు బస్టాండ్‌లో వాహనదారులకు ఎస్ఐ పోచయ్య అవగాహన సదస్సు నిర్వహించారు. వాహనదారులు హెల్మెట్ ధరించాలని. ధ్రువ పత్రాలను వెంట పెట్టుకోవాలన్నారు.

● చేగుంట : నార్సింగి మండలం వల్లూర్ గ్రామంలో శుక్రవారం ఎస్సై అహ్మద్ మొహినొద్దిన్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ యాదగిరి గౌడ్, సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

●నిజాంపేట : మండలంలోని నందగోకూల్ గ్రామంలో శుక్రవారం రోజున రోడ్డు ప్రమాదాలపై కళాజాత నిర్వహించారు. కార్యక్రమంలో కళాకారులు సిద్ధులు, మాధవి తదితరులు ఉన్నారు.

● హవేళిఘణపూర్ : మండల కేంద్రంలోని చౌరస్తాలో సైబర్ నేరాలపై ఎస్సై సత్యనారాయణ ప్రజలకు అవగాహన కల్పించారు. ఆపదలో ఉన్నప్పుడు సహాయం కోసం 100, 6303923823, 8712657963 నంబర్లకు ఫోన్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎస్సై సమియుద్దీన్, సిబ్బంది విజయ్, తదితరులు పాల్గొన్నారు.



నార్సింగి మండలం వల్లూర్‌లో అవగాహన కల్పిస్తున్న పోలీసులు


నర్సంపల్లిలో నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి

గాడి తప్పిన కాంగ్రెస్ పాలన

- దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

చేగుంట, జనవరి 17 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన గాడి తప్పిందని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నార్సింగి మండలంలోని నర్సంపల్లిలో రూ.20 లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. అలాగే నర్సంపల్లి, నర్సంపల్లిపెద్దతండా, వల్లూర్‌లో సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే గ్రామాల్లో అధికారుల పర్యవేక్షణ కొరవడి పాలన వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందన్నారు. దీంతో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆనంద్‌కుమార్, మాజీ ఎంపీపీ చిందం సబిత, మాజీ జడ్పీటీసీ కృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ సుజాత, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మైలారం బాబు, మాజీ సర్పంచులు చత్రీయనాయక్, బొమ్మగారి భారతి, అనందాసు మహేశ్వరీ, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు భాషనాయక్, అబ్దుల్‌వాహిద్ తదితరులు పాల్గొన్నారు. కాగా, నర్సంపల్లి, వల్లూర్ గ్రామాల్లో ఎమ్మెల్యే పర్యటనపై కాంగ్రెస్ నాయకులు నిరసన తెలిపారు. ముందుగా వెళ్లి కొబ్బరికాయ కొట్టి సీసీరోడ్డు పనులను ప్రారంభించిన హస్తం పార్టీ నేతలు ఎమ్మెల్యే గో బ్యాక్ అంటూ నినాదాలు చేశారు.

ఉర్సులో ఎమ్మెల్యే ప్రార్థనలు


ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి

శివ్వంపేట, జనవరి 17 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని గంగయ్యపల్లి గ్రామంలో ఫాజిల్ నగర అప్పగారి ఆశ్రమంలో మూడు రోజులపాటు నిర్వహిస్తున్న ఉర్సు శుక్రవారం ముగిసింది. ఎమ్మెల్యే సునీతా రెడ్డి హాజరై ప్రత్యేక ప్రార్థనలు చేశారు. నిర్వాహకులు నర్సింలు చిష్తి, నాయబ్ దాస్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ నిర్వహించారు.

సకాలంలో టీకాలు వేయించాలి

- ఉమ్మడి మెదక్ జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఈవో రాంజీ


గెలుపొందిన రైతులకు బహుమతులు అందజేస్తున్న అధికారులు

హత్నూర, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): పశువులకు సకాలంలో నత్తల నివారణ టీకాలు వేయించాలని పశు గణాభివృద్ధి సంస్థ ఉమ్మడి మెదక్ జిల్లా ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డాక్టర్ రాంజీ అన్నారు. హత్నూర మండల పరిధిలోని చింతల్‌చెర్వు గ్రామంలో పాల ఉత్పత్తులపై పోటీలు నిర్వహించి విజేత రైతులకు శుక్రవారం బహుమతులు అందజేశారు. పుట్టిన లేగ దూడలకు క్రమం తప్పకుండా ఆరు మాసాల వరకు నట్టల నివారణ మందులు వేయించాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ హేమలత, గోపాలమిత్ర సూపర్‌వైజర్ సిహెచ్. అర్జునయ్య, గోపాల మిత్రులు జి.నాగేష్. బి.సుధాకర్, మోసినొద్దిన్ పాల్గొన్నారు.

నల్లపోచమ్మ ఉత్సవాలు షురూ


అమ్మవారిని దర్శించుకుంటున్న నాయకులు

నర్సాపూర్, జనవరి 17(ఆంధ్రజ్యోతి): నర్సాపూర్‌లోని నల్లపోచమ్మ ఆలయ వార్షికోత్సవ ఉత్సవాలు శుక్రవారం వైభవంగా మొదలయ్యాయి. పీఠాధిపతి మాధవానందస్వామి నేతృత్వంలో వేదపండితులు హరిప్రసాద్‌శర్మ సోదరుల ఆధ్వర్యంలో పూజాకార్యక్రమాలు నిర్వహించారు. ఎమ్మెల్యే సునీతారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్, మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్ తదితరులు అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ప్రముఖ వ్యాపారి పైడి శ్రీధర్‌గుప్తా ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ రాజు యాదవ్, మాజీ ఎంపీపీలు రమణారావు, శ్రీనివాస్‌గౌడ్, లలిత, మాజీ జడ్పీటీసీలు శ్రీనివాస్‌గుప్తా, మాధవిజగదీష్ తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా వాహనాల తనిఖీ

నారాయణఖేడ్, జనవరి 17(ఆంధ్రజ్యోతి): నారాయణఖేడ్ పట్టణంలో శుక్రవారం సాయంత్రం ఎస్ఐ శ్రీశైలం ఆధ్వర్యంలో ముమ్మరంగా వాహనాల తనిఖీ నిర్వహించారు. బీదర్‌లోని ఏటీఎంలలో డబ్బులు పెట్టడానికి వెళ్లిన వారిపై కాల్పులు జరిపి, డబ్బులతో గుర్తు తెలియని వ్యక్తులు పారిపోయిన నేపథ్యంలో తనిఖీ చేపట్టారు.

రియల్ భూములకు రైతు భరోసా కట్

(5వ పేజీ తరువాయి)

ఈవోల ద్వారా సేకరిస్తున్నామని పటాన్‌చెరు తహసీల్దార్ రంగారావ్ పేర్కొన్నారు.

సాగులోలేని భూముల వివరాల కోసం అన్వేషణ

సాగులోలేకుండా బీడువారిన వ్యవసాయ భూములను గ్రామాలలో అన్వేషిస్తున్నారు. గత ఏడాదిగా సాగు చేయని స్వర్గంలో ఉంటాయి. ఫాంహౌజ్‌లు, రిసార్ట్‌హోమ్స్, ఆర్గానిక్ వ్యవసాయ క్షేత్రాలకు రైతుభరోసా పరిధిలోకి తెస్తారా అన్నదానిపై అధికారులకు సైతం స్పష్టత లేదు.

రైతుభరోసా లబ్ధిదారుల సర్వే

సాగులో ఉన్న వ్యవసాయ భూములను క్షేత్రస్థాయిలో గుర్తించేందుకు పక్కాగా చర్యలు తీసుకుంటున్నాం. పటాన్‌చెరు మండల పరిధిలో ఎక్కువగా రియల్ ఎస్టేట్ సంస్థలు కొనుగోలు చేసిన భూములు ఎక్కువ సంఖ్యలో ఉన్నాయి. అసలు వ్యవసాయం చేయని భూముల వివరాలను సేకరిస్తున్నాం.

- రంగారావు, పటాన్‌చెరు తహసీల్దార్